**అమెరికా స్త్రీ నిజాయితినీ, భారత స్త్రీ సంస్కారాన్నీ ప్రతిబింబించిన ఇండో-అమెరికన్ మిర్రర్!**

ఆ వేళ శనివారం.

చిన్నప్ప తన బాస్ టిమ్‌నీ, అతని భార్య హాలీని భోజనానికి పిలిచాడు. చిన్నప్పభార్య డెబ్బీ పొద్దుట్నించీ తెగ హడావుడిపడిపోతోంది. మామూలుగా శనాదివారాల్లో వుండే బజార్లూ, బట్టలుతకడాలూ, దుమ్ముదులపడాలూ చేస్తూన్నా, ఇంకా చెయ్యాల్సిందేదో ఓటి మిగిలి పోతూనే వుంది.

అక్క కామాక్షికి అసలే ఊపిరాడడం లేదు. ఎప్పుడో పొద్దుపోయేక తినే వంట పొద్దున్నే మొదలుపెట్టిందావిడ. రెండు కూరలూ, రెండుపచ్చళ్ళూ పులుసూ, చారూ, పులిహోరా, చక్రపొంగలీ ఎన్నిచేసినా ఏదో తక్కువ గానే ఉంది తనకి.

"వాళ్ళకి మన భోజనమే కొత్త. మన ఉప్పులూ కారాలూ వాళ్ళు తిన్లేరు. నువ్వూరికే ఇదైపోకు" అంటూనే ఉన్నాడు చిన్నప్ప.

"ఇదిగో అయిపోయింది. యింకేం చెయ్యన్లే" అంది కామాక్షి పోపుల డబ్బా కోసం వెతుకుతూ.

"కనీసం కారం బాగా తగ్గించు. దేవిక్కూడా ఏంపంత అలవాటులేదు. లేకపోతే తెనాలి రామలింగడి పిల్లి కథ కాగలదు" అన్నాడు చిన్నప్ప

"అలాగే. కారం వెయ్యన్లే" అంది కామాక్షి. అందే కాని మిరపకాయల డబ్బామీద చెయ్యేశాక మాత్రం ఆవిడ ధోరణిలోనే ఆవిడ చేసుకుంటూపోయింది. ఆ మిరపకాయలు చూస్తూంటే డెబ్బీకళ్ళు మిరుమిట్లు గొల్పేయి. చిన్నప్ప వస్తున్న నవ్వాపుకుని బయటికి వెళ్ళిపోయాడు.

టిమ్, హాలీ సరిగ్గా ఆరు గంటల కొచ్చారు. వస్తూ వాళ్ళు చిన్న గులాబీ పూలగుత్తి తీసుకొచ్చారు.

"అబ్బ! ఎంత బావున్నాయో!" అంది ఆ పువ్వులందుకొని వాసనచూస్తూ డెబ్బీ. "థ్యాంక్యూ."

"మమ్మల్ని పిలిచినందుకు మీకు థ్యాంక్సు చెప్పాలి" అంది హాలీ.

చిన్నప్ప వాళ్ళ కోట్లు అందుకుని క్లాసెట్‌లో పెట్టాడు.

"రండి కూర్చోండి." అంది ఓ పక్కకి నిలబడి వాళ్ళకి దారిస్తూ.

"ఈవిడ మా ఆడబడుచు కామాక్షి. ఆవిడ కొడుకు వెంకు" అని వాళ్ళని పరిచయం చేస్తుంటే టిమ్, హాలీ నవ్వుతూ, "హౌ డు యు డూ" అన్నారు.

కామాక్షి చిన్నగా నవ్వి వూరుకుంది. వెంకు "హలో" అన్నాడు. వాళ్ళద్దరికీ కొంచెంబెరుగ్గాఉంది- ఎలా కూర్చోవాలో, ఏం మాట్లాడాలో అన్న ఆలోచన్లతో.

"తాగడానికేం తెమ్మంటారు?" చిన్నప్ప టిమ్‌నీ, హాలీనీచూస్తూ అడిగేడు.

"ఏదైనాసరే" అన్నాడు టిమ్.

"స్కాచ్? కాకపోతే రెడ్‌వైన్, షెర్రీ ఉన్నాయి"

"నేను స్కాచ్ తీసుకుంటాను."

"ఐస్‌తోనా?"

"యస్ ప్లీజ్."

"నాకేం అక్కర్లేదండీ" అంది హాలీ. డెబ్బీ షెర్రీ అడిగింది.

"నీకో?" అన్నాడు చిన్నప్ప వెంకుతో.

"నాకేం వొద్దు" అన్నాడు వెంకు సోఫాలో ఓ మూలకి వొదిగిపోయి యిబ్బందిగా కదుల్తూ.

కామాక్షిని ఆరెంజిజూస్ తాగమన్నాడు. కానీ ఆవిడ తనకేం వొద్దంది.


చిన్నప్ప లోపలికెళ్ళి ఓ ట్రేలో రెండు స్కాచ్‌లూ, ఓ షెర్రీ, కాగితం రుమాళ్ళూ, రెండు చిన్న ప్లేట్లలో వేరుశనగ గింజలూ తీసుకొచ్చి వాళ్ళకిచ్చాడు.

"మీ అక్కయ్య చాలా అందంగా వుంది." అంది హాలీ చిన్నప్పతో.

చిన్నప్ప నవ్వి థ్యాంక్స్ చెప్పి, కామాక్షితో హాలీ మాట చెప్పాడు. ఆవిడ సిగ్గుపడిపోయి "సరేలే." అంది.

"మీరలా అంటే మా అక్కయ్యకి సిగ్గుగా వుంది. ఇండియాలో సాధారణంగా మేం అలా ఒకళ్ళ మొహంమీద వాళ్ళ అందం గురించి మాట్లాడం" అన్నాడు చిన్నప్ప హాలీకి వివరిస్తూ.

"నేను హేళన చేస్తున్నాననుకోకండి సుమా. నిజంగానే ఆవిడ చాలా అందంగా వున్నారు."





# జమాఖర్చుల పట్టిక

నిడుదవోలు మాలతి

"అబ్బే లేదండీ. మీరు హేళన చేస్తున్నా పొగడ్తకి పొంగిపోని వాళ్ళెవరు?" అన్నాడు చిన్నప్ప.

"నువ్వుకూడా మీ మామయ్యలాగే బిజినెస్ స్కూల్‌కి వెళ్తావా?" టిమ్ వెంకుని అడిగాడు.

"తెలీదండీ. నేనింకా ఏం ఆలోచించలేదు" అన్నాడు వెంకు తూచి మాట్లాడుతూ.

కామాక్షికి సౌండ్‌బాక్స్ చెడిపోయిన సినిమా చూస్తున్నట్టుంది. ఆవిడ కొచ్చిన నాలుగు ఇంగ్లీషు ముక్కలూ ఈ యిద్దరు అమెరికన్ల మాటలు అర్థం చేసుకోడానికి పనికిరాలేదు.

భోజనాలబల్ల సర్దడానికి దేవి (డెబ్బి) లోపలికి వెళ్తే కామాక్షికూడా ఆవిడ వెనక లోపలికెళ్ళింది.

"నేనేదేనా సాయం చెయ్యనా?" అని హాలీ హాల్లోంచే అడిగింది కాని దేవి అవసరం లేదంది.

పది నిముషాల్లో దేవి అందర్నీ భోజనాలకి లెమ్మని పిలిచింది.

తింటున్నంతసేపూ టిమ్ పిట్టకథలు చెప్తూనే వున్నాడు.

చిన్నప్ప విరగబడి నవ్వుతూనే వున్నాడు.

హాలీ కామాక్షి వేపు తిరిగి, "మీ చీరె చాలా బావుంది." అంది.

కామాక్షి ఉల్లిపాయ రంగు పువ్వులూ, గోరంచు జరీ వున్న పోచంపాడు తెల్లచీరె కట్టుకుంది. హాలీ మాటకి ఆవిడ చిన్న నవ్వు నవ్వి ఊరుకుంది.

"బోలెడు చీరెలు తీసుకొచ్చారామీరు."

ఈసారి దేనిని అడగాల్సొచ్చిందో? ఆవిడ ఏవిటంటోందని. దేవి తెలుగు కామాక్షి ఇంగ్లీషు కంటె మెరుగు కాకపోయినా, ఆ రెండు వాక్యాల సంభాషణా సాయం పట్టగలిగింది.

"మీరు బోలెడు చీరలు తెచ్చివుండాలి"

"ఆఁ ఇక్కడ చాకలాళ్ళుండరుగదా అని కొంచెం ఎక్కువే తెచ్చాను."

కామాక్షి కొంచెంసేపు forkతో కుస్తీ పట్టి, చిన్నప్పతో మెల్లిగా అంది: "నేను చేత్తో తింటే వీళ్ళేవేనా అనుకుంటారా?"

"అనుకోరులే. చేత్తో తిను పరవాలేదు" అన్నాడేకాని చిన్నప్ప ఆ సంభాషణ అతిధులకి తెలియజెయ్యకుండా ఉండలేకపోయాడు.

"మేం ఇండియన్స్‌ం, అన్నం చేత్తో

నెలకు రూ. 1,000/-లు
సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ 10/-, ఎలక్ట్రిక్ గైడ్ 10/-, టైలరింగ్ & కటింగ్ 10/-, మెడికల్ సెక్స్ గైడ్ 10/-, 88 ఛాయాచిత్రములతో వైవాహిక జీవితం 100 ఛాయాచిత్రములతో 10/-, 300 కాటేజీ ఇండస్ట్రీ గైడ్ 20/-, రేడియో గైడ్ 10/-, సచిత్ర కోకశాస్త్ర 10/- పోస్టేజి 1-50 అదనం.

INTERNATIONAL BOOK Co,
Aligarh-25 (U.P.)

గల్ఫ్ దేశాలలో
ఉద్యోగావకాశాలు

మిడిల్ ఈస్ట్ దేశాలలో డైరెక్టు ఉద్యోగాలు పొందేందుకు ఉచిత సాహిత్యం, మరియు గైడెన్స్ కొరకు వ్రాయండి. స్వంత చిరునామా కలిగిన స్టాంపు అంటించిన కవరు పంపండి.

Globe Service Information
Centre (Regd.) (AV-4)
WZ-69, Nangli Jalib,
New Delhi-110058.

మీకు బేబి / బాబు కావాలా



స్త్రీసంజీవి
నెం 2
సంతాననిధి

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలలో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయంవీధి తెనాలి-2. | 2 వ లైను, కేదారేశ్వర పేట విజయవాడ-3.

తింటాం. అంటే అక్షరాలా చేత్తోనే తింటాం. మా అక్కయ్యకి చేత్తో తినకపోతే- తిందో, లేదో కూడా తెలీదు" చిన్నప్ప గట్టిగా నవ్వేడు.

వెంకికి మేనమామ మాటలు అపహాస్యంలా తోచేయి.

"నా మటుకు నాకు అదిన బబుగా నే అనిపిస్తోంది" అన్నాడు టిమ్.

"నిజానికి చేత్తో తినడం సుళువుకూడా కదా! ఈ ఫోర్కులూ అవీ యెందుకొచ్చేయోకాని" అంది హాలీ- తనుకూడా ఫోర్కు పక్కన పెట్టేసి- కామాక్షి తినడం గమనిస్తూ.

టిమ్, హాలీ వంటకాల్ని తెగ మెచ్చుకున్నారు- మహారుచిగా వున్నాయి, అద్భుతంగా వున్నాయి, ఇటువంటి భోజనం జన్మలో చెయ్యలేదంటూ.

దేవి ప్రతిసారీ, "యూ ఆర్ వెల్కం" అంటోంది. కామాక్షి ఆశ్చర్యంగా వాళ్ళిద్దర్నీ చూస్తోంది.

హాలీ అలవాటయిన మనిషిలా ఠుబ్బరంగా ఆ పులుపులూ, కారాలూ తింటోంది కాని టిమ్ మాత్రం అవసపడుతున్నట్టే కనిపించాడు. అతని మొహం కెంపు వర్ణానికి తిరిగింది. ముద్ద ముద్దకీ గుక్కెడు నీళ్ళు తాగుతూ, 'ష్ష్' అంటూ ఊదుకుంటూ తింటూ "డెలీషస్" అంటుంటే అర్థం చేసుకోడం ఆవిడకి కష్టమైంది.

"ఆయనక్కొంచెం పెరుగు వెయ్యి. ఆ నోటి మంటలు తగ్గుతాయి," అంది చిన్నప్పతో.

"అబ్బే. నాకేం అవసరం లేదు. కారం కొంచెం ఎక్కువగానే వుంది కాని చాలా బావున్నాయి."

"ఫరవాలేదు. పెరుగు వేసుకోండి. బావుంటుంది."

"మీరలాగే తింటారా?" టిమ్ కొంచెం పెరుగు కూర మీద వేసుకుంటూ అడిగాడు.

"అహాఁ పెరుగు అన్నం తినకుండా మా భోజనం పూర్తి కాదు. నిజానికి ఈ పులుపులూ, కారాలూ తిని పెరుగు తినకపోతే జబ్బు చేస్తుంది కూడాను"

తెలుగువాళ్ళుకూడా ఈ భోజనం తట్టుకోడానికి పెరుగు తింటారన్న సంగతి వినడం టిమ్‌కి తృప్తి కలిగించింది. భోజనాలు ముగించి అందరూ హాల్లోకి వచ్చారు.

టిమ్, హాలీ కూడా మళ్ళీ మరోసారి వంటల్ని మెచ్చుకున్నారు.

దేవి మళ్ళీ "యూ ఆర్ వెల్కం" అని చెప్పింది.

మడతపడ్డ అంచు సరిచేసుకుని

# విశ్వ యాత్రికులు

అనల యానమున కిరణ పక్షముల
తరలిపోవు నో తారక చెప్పుము
ఏ నిశీథ నిద్రాణ కుహరముల
మూతపడును నీ పక్షము లిప్పుడు?

నిరాశ్రయాంబర చరా, యాత్రికా,
సితా సితాస్ఫుట శశాంక! తెల్పుము
ఏ దిన రజని స్వాదు గర్భమున
మోద నిద్ర మున్గుదువో యిప్పుడు?

లోకాతిథ్య నిరాసిత పథికుని
రీతి తిరుగునో వాత పోతమా!
తరంగదోలనొ తరు శాఖలనో
ఇర వేదైనను దొరకెనటోయీ?

"The World's Wanderers"
-Shelley.

అనువాదం :
-మల్లవరపు విశ్వేశ్వరరావు

సోఫాలో కూర్చున్న కామాక్షిని చూస్తూ హాలీ అంది "నాకలాటి చీరె తెప్పించి పెడతారా?" అని దేవితో.

దేవి ఆ మాట కామాక్షితో అంటే, కామాక్షి నవ్వేసి "అదెంత పని కనక. తప్పకుండా పంపిస్తానని చెప్పు" అంది.

"సరి. ఇవాళ్టినించి యెప్పుడెప్పుడా అనియెదురుచూస్తూ కూర్చుంటుంది హాలీ. ఇహ నాక్కూడా నిద్రుండదు" అన్నాడు హాస్యం చేస్తూ.

"నువ్వామాట హాస్యానికన్నా నేను మటుకు ఆ చీరెకోసం యెదురు చూడ్డం ఖాయం" అంది హాలీకూడా సుతారంగా నవ్వుతూ.

"ఊఁ. హఠాత్‌గా నీ చీరె ఎంత హిట్టయిపోయిందీ," అన్నాడు చిన్నప్ప కూడా నవ్వుతూ.

"ఆవిడ కంత సరదాగా వుంటే నేనెప్పుడో వెళ్ళి పంపించే వరకూ ఆగడం ఎందుకు. ఆర్నెల్లపైమాట. ఇది ఇచ్చేస్తాను, తీసుకోమను." అంది కామాక్షి.

చిన్నప్ప ఆ మాట హాలీకి చెప్పాడు.

హాలీ "భలే మనిషే మీ అక్కయ్య" అని నవ్వేసింది.

చిన్నప్ప "హాస్యం కాదు నిజంగానే" అన్నాడు.

హాలీ మొదట నమ్మలేదు. తరవాత

ఒప్పుకోలేదు అది న్యాయం కాదంది. చిన్నప్ప. కామాక్షి మళ్ళీ మళ్ళీ చెప్పడంతో కామాక్షి ఆ చీరె ఖరీదు తీసుకుంటే తీసుకుంటానంది.

"డబ్బు తీసుకుని యివ్వాలినంత గొప్ప చీరేం కాదండీ" అని కామాక్షి వొప్పుకోలేదు

ఈ వాదనలతో తనకి సంబంధం లేదని దేవి వంటింట్లోకి వెళ్ళి. పళ్ళాలూ. గ్లాసులూ తొలిచి డిష్ వాషర్‌లో పెట్ట సాగింది. అది చూసి కామాక్షి లోపలి కెళ్ళింది.

"నేనెలాగా వాళ్ళతో మాట్లాడలేను. ఈ గిన్నెల సంగతి నే చూస్తాను. నువ్వెళ్ళు" అంది కామాక్షి.

"అంత వంట మీరిద్దరూ చేశారు. గిన్నెల పని నా కొదిలెయ్యండి," అంటూ హాలీ లోపలికొచ్చింది.

"ఎవరూ వద్దండీ నేను చేసేస్తాను. రెండు నిముషాల్లో" అంది దేవి.

ఆఖరికి చిన్నప్ప వచ్చి తాను వాటి సంగతి చూస్తానని, ఆడవాళ్ళని ముగుర్నీ హాల్లోకి పంపించేశాడు. దేవి మాత్రం వెనక్కి తిరిగివచ్చి చిన్న చిన్న కప్పుల్లో పోసిందీ. స్వీట్లూ ఓ ట్రేలో పెట్టుకుని తీసికెళ్ళింది హాల్లోకి.

ఓ అరగంట కూర్చుని కబుర్లు చెప్పి హాలీ, టిమ్ "వెళ్తాం" అని లేచారు.

కామాక్షి గబగబా తన గదికి వెళ్ళి చీరె మార్చుకుని, ఓ కాగితపు సంచితో మళ్ళీ వచ్చింది

"మరో అందమైన చీరా?" అంది హాలీ నవ్వుతూ.

కామాక్షి తన చేతిలో వున్న కాగితపు సంచి హాలీకి అందిచ్చింది.

హాలీ. "మరి డబ్బు తీసుకోవాలి," అంది

కామాక్షి తల అడ్డంగా ఊపింది.

"థ్యాంక్యూ వెరీమచ్" అంది హాలీ, యింకేం అన్లేక.

"రేపో, ఎప్పుడో నీకు వీలయినప్పుడు ఆవిడకి ఊరు చూపించకూడదూ?" అన్నాడు టిమ్ సలహాగా

"నిజమే" అంది హాలీ మహదానందంతో. "రేపు ఆదివారం నాకు ఏం పనేదు కూడాను రేపు తీసుకెళ్తాను. వస్తారా?" అనడిగింది హాలీ చిన్నప్పని.

"మీ కెందుకండీ, అనవసరపు శ్రమ. నేనే తరవాత ఎప్పుడైనా తీసుకెళ్తాను," అన్నాడు చిన్నప్ప.

"అబ్బే! అవసరం అనీకాదు. శ్రమా లేదు. నాకూ సరదాగా వుంటుంది. రేపు




ఈ నెల విడుదల:
EMESCO CROWN BOOKS
భార్గవి
రచన: లలితాదేవి
304 పేజీలు! 12 రూ॥లు మాత్రమే!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237; రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-500003

**DOCTORS :**

**Learn Practical Hypnotism**

Psychiatrists, Neurologists Cardiologists, Gynaecologists. obstetricians, Physicians and Surgeons, all medical practitioners.

Learn Hypnotism and Hypnotherapy in person or by post Cure pschosomatic diseases with confidence.

In England, France. America, Russia and all advanced countries thousands of experiments have been conducted on Hypnotism, repeatedly verified and made Hypnotherapy a reliable medical science. Millions of patients are benefitted.

Hypnotism works wonders when Allopathy. the Modern Medicine stays baffled and squanders millions of rupees for research in alleviating the ailing mankind. Learn Hyphnotherapy, help your patients and prove yourself worthy of your title- Doctor of Medicine. Contact in person on Sundays or send Rs. 5-00 by M. O. for particulars.

**Dr. VASU's HOMEOPATHY AND HYPNOTHERAPY HOSPITAL,**
3-4-428/B (Near Madapati Girls School),
NARAYANAGUDA, HYDERABAD—500 029.







పది గంటల కొస్తాను," అందావిడ.

"సరే మీ కంత సరదాగా వుంటే."

కామాక్షి కొంత మొహమాటపడింది. "ఆవిడతో యెందుకు మధ్య" అంటూ చిన్నప్ప ఫరవాలేదని నచ్చ చెప్పాడు.


తారల ఫోటోలు


శ్రీదేవి.., జయసుధ.., జయప్రద.., జయమాలిని, సుజాత.., మాధవి.., ప్రభ.., కవిత.., ఏయన్నార్, ఎన్టీఆర్.., శోభన్‌బాబు.., కృష్ణ.. కృష్ణంరాజు, మోహన్‌బాబు.., కమలహాసన్.. చిరంజీవి.!

వీరిలో ఎవరి ఫోటో కావాలన్నా ఫోటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....! ఫోటోతో పాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫోటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.

దాసరివారి వీధి * విజయవాడ-2.





చిన్నప్ప మళ్ళీ ఆలోచించి, "వెంకుని కూడా పంపనా?" అని హాలీని అడిగాడు.

"తప్పకుండా" అందావిడ.

* * *

మర్నాడు సరిగ్గా పది గంటలకి హాలీ కారు తీసుకొచ్చింది కామాక్షినీ వెంకునీ తీసుకెళ్ళడానికి. శ్యాం కూడా వెళ్తానని గొడవ పెట్టాడు. చిన్నప్ప వద్దన్నాడు కానీ, హాలీ "ఫరవాలేదు పంపగండి."

చిన్నప్ప వెంకుని పక్కకి పిలిచి ఇరవై డాలర్లిచ్చి సోడాతో సహా ఏం కొన్నా డబ్బియ్యమని చెప్పాడు.

హాలీ కారు ఊరు మధ్యనించి పోనిస్తూ అన్నీ వాళ్ళకి చూపించింది. యూనివర్సిటీ, ప్లానెటేరియమ్, సిటీ హాల్, పార్కు, ఆకాశాన్నంటే మేడలూ.... ఆ తరవాత బాతుల చెరువు దగ్గరకి తీసి కెళ్ళింది. అక్కడికి చాలామంది వచ్చారు చాలామంది పిల్లలు రొట్టెముక్కలూ, పేలాలూ ఆ బాతులకి వేస్తున్నారు. శ్యాం కూడా పాప్‌కార్న్ కొనమనీ, బాతులకి వేస్తాననీ అడిగాడు. హాలీ రెండు పాకెట్లు తీసుకుంది. వెంకు డబ్బు ఇవ్వబోయేడు కాని ఆవిడ ఇవ్వనివ్వలేదు, ఆ తరవాత ఊరుచివర్న ఉన్న మాల్‌కి తీసి కెళ్ళింది.

ఓ యాభై షాపులున్న మాల్ అది. చాలా మటుకు బట్టల షాపులూ, జోళ్ళ షాపులూ, పుస్తకాలూ, రేడియోలూ, రికార్డులూ, బొమ్మలమ్మే షాపులూ, రెండు మూడు చిరుతిళ్ళ షాపులూను అవి. రకరకాల వస్తువులు రకరకాల సైజుల్లో, రకరకాల రంగుల్లో, రకరకాల ధరల్లో విశ్వామిత్ర సృష్టిని తలపింపచేస్తూ వున్నాయి. కాలి చిటికెన వేలయినా కదపక్కర్లేకుండా పై అంతస్తుకి మోసుకుపోయే మెట్లూ, చెయ్యెత్తక్కర్లేకుండానే దగ్గర కెళ్ళేసరికి తెరుచుకుని స్వాగతం పలికే తలుపులూ, నియాన్ లైట్లూ, ప్లాస్టిక్ చెట్లూ, కామాక్షిలో ఏ భావాలు కలిగించేయో కాని ఆవిడ పైకి మాత్రం ఎలాటి భావం చూపించలేదు. వెంకుకి మరో లోకంలో వున్నట్టుంది.

ఓ గంట సేపు తిరిగేసరికి కామాక్షికి వున్న ఓపికంతా నశించిపోయింది. రెండు వేపులా మైలున్నరకి పరుచుకున్న అంత కట్టడం ఆవిడకి ఇరుగ్గా అనిపించి ఊపిరాడలేదు.

"ఎక్కడేనా కాసేపు కూర్చుందాంరా" అంది ఆవిడ వెంకుతో.

వెంకు హాలీని అడిగేడు "ఎక్కడేనా కూర్చోవచ్చా?" అని.

"అలాగే అదిగో ఆ కాఫీ హౌస్‌కి వెళ్దాం. ఏదేనా తినొచ్చుకూడా" అంది హాలీ

రెస్టారెంట్‌లో బాగా జనం వున్నారు. క్యూలో యిరవై నిముషాలు నిల్చోవలసి వచ్చింది.

"గుక్కెడు కాఫీ కోసం ఎన్ని పాట్లు" అనుకుందావిడ "ఇంటికిపోతే బాగుణ్ణురా భగవంతుడా!" అని కూడా అనుకుంది మనసులోనే

వాళ్ళు తినడం అయిం తరవాత వెంకు మళ్ళీ పర్సు తీశాడు కాని, మళ్ళీ హాలీ అతన్ని ఇవ్వనివ్వలేదు. కామాక్షి వెంకుకి పిన్‌బాల్ మెషీన్ చూపించి "ఆడతావా?" అనడిగింది.

వెంకు మొహమాటపడుతూ, "ఆడను" న్నాడు. మొత్తమ్మీద మూడున్నరవరకూ వాళ్ళకి వింతలూ, విశేషాలూ చూపించి హాలీ వాళ్ళని ఇంటికి తీసుకొచ్చింది. కామాక్షీ, శ్యాం బాగా అలసిపోయారు, శ్యాం కార్లోనే కామాక్షి వళ్ళో నిద్రపోయాడు.

వెంకు కాలింగ్ బెల్ నొక్కితే, చిన్నప్ప వచ్చి తలుపు తీశాడు.

హాలీని కూడా లోపలికి రమ్మన్నాడు కాని ఆవిడ "లేదు. నాకు ఒకటి రెండు చిల్లర పనులున్నాయి. మరోసారొస్తాను. నాతో వచ్చినందుకు మీ అక్కకీ, వెంకుకూ థ్యాంక్స్ చెప్పండి" అని చెప్పేసి వెళ్ళిపోయింది.

"వాళ్ళని తీసికెళ్ళినందుకు మీకు థ్యాంక్స్" అన్నాడు చిన్నప్ప.

"యూ ఆర్ వెల్కం" అందావిడ కారులోంచి, దేవి శ్యాంని కామాక్షి చేతుల్లోంచి తీసుకుంది గదిలో పడుకోపెట్టడానికి.

"ఊం ఎలావుంది" అన్నాడు చిన్నప్ప

కుర్చీలో కూలబడ్డ కామాక్షినీ, పక్కన నిలబడ్డ వెంకునీ చూస్తూ.

కామాక్షి మాట్లాడలేదు.

"బావుంది" అన్నాడు వెంకు.

"నీకేం బావున్నట్టు లేదు ఈ తిరగడం" అన్నాడు చిన్నప్ప కామాక్షితో వదిలిపెట్టకుండా.

"ప్చ్" చప్పరించేసింది కామాక్షి. ఓ క్షణం వూరుకుని మళ్ళీ అంది "బహుశా నేనావిడతో వెళ్ళకుండా వుండాల్సింది."

చిన్నప్ప నొచ్చుకున్నాడు. "నువ్వలా అనుకుంటావనుకోలేదు. లేకపోతే పంపే వాణ్ణే కాను. నువ్వేదో ఆవిడకి చీరిచ్చావు. ఆవిడ ప్రతిగా నీకేదో చెయ్యాలనుకుంది. మీ కిద్దరికీ నచ్చిందికదా అని నేననుకున్నాను" అన్నాడతను నెమ్మదిగా.

కామాక్షి త్రుళ్ళిపడింది. "ఏంవిటన్నావు?" అనడిగింది మళ్ళీ.

ఆవిడ సరదా నువ్వు తీర్చావు కనక నీ సరదా ఆవిడ తీర్చాలనుకుందంటున్నాను."

"అంటే నువ్వనడం, నేనావిడకి ఆచీరె ఇవ్వకపోతే నన్నావిడ తీసికెళ్ళేది కాదనా? నా కోసం ఖర్చుపెట్టిన ఆ డబ్బూ, టైమూ కూడా ఆ చీరెకి కటిన ఖరీదా?"

హోలీ అంత సరదాగా తనతో తిరగడం స్నేహధర్మం మీద కాదన్న సత్యం ఆవిడకి అయోమయంగా వుంది

"అది కాదక్కయ్యా. మరీ అంత చాదస్తంగా మాట్లాడకు. ఇక్కడి వాళ్ళెవరూ ఏదీ వూరికే పుచ్చుకోరు. మరి ఆవిడ డబ్బిస్తానంటే నువ్వు పుచ్చుకోనన్నావు"

"కట్టి విడిచిన చీరెకి ఖరీదెలా పుచ్చుకోమంటావు?

"అదేమరి ....ఏదో ఓటయిందిలెద్దూ"

"చూడు, నాకు మాట్లాడ్డం సరిగ్గారాదు. కాని మన సంప్రదాయం నీకుతెలుసుకదా. బజారు లెక్కల్లా ఈ ఇచ్చిపుచ్చుకోడాలు అంత ఖచ్చితంగా మన జీవితాల్లో జరుగుతాయా? ఇవ్వవలసిన చోటఇస్తాం. పుచ్చుకోవలసినచోటపుచ్చుకుంటాం. జీవితంలో అదొక భాగం. అంతేకాని ఎప్పటికప్పుడు ఇలా అణాపైసల్లో పెసలు చేసుకోడాని కవుతుందా? నువ్వావిడకి సరిగ్గా చెప్పి వుంటే ఆవిడ ఆ టైంలో మరో పని కొచ్చే పనేదైనా చేసుకుని వుండేది కదా..."

కామాక్షి ఒక్క క్షణం ఆగి మళ్ళీఅంది "ఎంతమంది ఎన్ని విధాల సాయంచేస్తే నువ్వీస్థితికొచ్చేవు? అవన్నీ నువ్వూ, నేనూ తీర్చగలిగిన ఋణాలేనా?"

దేవికి కామాక్షి మాటలన్నీ అర్థం కాకపోయినా ఆవిడ భావం కొంతవరకు గ్రహించగలిగింది.

"మీకు ఎవరేనా సాయంచేస్తే మీరు మళ్ళీ ఏం చెయ్యకుండా ఊరుకుంటారా," అంది దేవి ఆశ్చర్యంగా.

"నువ్వు కూడా మా అక్కయ్యలాగే మరీ చెక్కాముక్కా చేసి మాట్లాడుతున్నావు. అది మాటల్లో అంత సుళువుగా చెప్పగలిగేదికాదు. ఆవిడ మాట్లాడుతున్నది ఒక జాతి జీవన విధానంగురించి. అందులో యిచ్చిపుచ్చుకోడాలూ, సహాయ సహకారాలూ ఒక భాగంగా జరిగిపోతాయి. ఇందాకా ఆవిడ అంది చూడు- బోలెడుమంది నాకు సాయంచేస్తేనే నేనీ స్థితి కొచ్చేననీ? కాని తను యెంతమందికి సాయం చేసిందో చెప్పలేదు కదా!" అన్నాడు చిన్నప్ప.

ఆ క్షణంలో అతని మనసులో అతనికి అక్క అంటే యెక్కడలేని గర్వం కలిగింది.

